నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


మంగళవారం 20 ఫిబ్రవరి 2024


## మా పొలాలకు... సాగునీరు ఇవ్వరా

-అక్రమంగా తూమును ఓపెన్ చేసి నీళ్లను వేరే వైపు మళ్ళిస్తారా

-ఇరిగేషన్ అధికారులపై పుల్లూరు గ్రామ రైతుల ఆగ్రహం

-భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు కూరెల్లి జస్వంత్ రెడ్డి






వివరాలు 5లో


## రామయపల్లిలో చత్రపతి శివాజీ విగ్ర ఆవిష్కరణ

జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్

మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి




వివరాలు 5లో


ఇంజనీరింగ్ కళాశాలను...

## సందర్శించిన మంత్రి



మేజర్ న్యూస్ పుల్కల్; ఉమ్మడి పుల్కల్ మండల్ లోని సుల్తాన్పూర్ జేఎన్టీయూను 2012 సం. లో ఉన్నత విద్య శాఖ మాత్రిగా ఉన్న సమయంలో 350 కోట్ల నిధులతో, 165 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకంగా ఆందోల్ నియోజకవర్గంలో నిర్మించిన ఏఔఖీజ ఇంజనీరింగ్ కళాశాలను నియోజకవర్గ నాయకులతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సందర్శించి 2.21 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి, జేడ్ పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, ఆర్డీవో పాండు, పుల్కల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, సుభాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, మల్లారెడ్డి వసంత్ గౌడ్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకోవాలి

- లక్ష్యాల సాధనకు శ్రమించాలి.
- అమ్మాయిల చదువుతూనే సమాజంలో మార్పు.
- విద్యతో పాటు సంస్కారవంతులైన పౌరులుగా ఎదగాలి.
- సమాజ హితం కోసం అవసరమైన నూతన ఆవిష్కరణలు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పాలిటెక్నిక్ కళాశాల శివంపేట, సుల్తాన్పూర్ జేఎన్టీయూ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల సంగుపేట్ నందు రూ : 430.77 లక్షల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ సైన్సు - టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాల సాధనకు కఠినంగా శ్రమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.


వివరాలు 2లో


ఐసిడిఎస్ కార్యాలయ అవరణలో...

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిల్స్

**అంగన్ వాడి ఉద్యోగులకు నూతన డ్రెస్‌లు అందజేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సోమవారం 20 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ అంగన్వాడీ ఉద్యోగులకు నూతన డ్రెస్లు పంపిణీ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ 4016 రూపాయల పెన్షన్ అందజేయడం జరిగిందని గుర్తు చేశారు.






వివరాలు 2లో


## తెలంగాణకు... గుండెకాయగా కాళేశ్వరం

- పేదింటి ఆడపిల్లకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం.
- కేసీఆర్ హయాంలో ప్రజాకర్షణ పథకాలు.
- కెసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం.

: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




వివరాలు 3లో

# ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

సోమవారం పుల్కల్ , చౌటుకూర్ మండలాలలోని శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాల, సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాల , వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల లలో రూ : 430.77 లక్షల తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు గతంలో తాను ఉన్నత విద్యా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజకవర్గంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో మంజూరు చేసినట్లు తెలిపారు. కళాశాల సమస్యలు తెలుసుకోవడానికి తాను కళాశాలకు వచ్చినట్లు తెలిపారు. శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం తన వంతు కృషి చేయునట్లు తెలిపారు .కళాశాలలో ప్రహరీ గోడ ,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . త్వరలో కళాశాలకు బాలికల వసతిగృహం ప్రయోగశాలల ఏర్పాటుకు, మౌలిక వస్తువుల మెరుగు కు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఉన్నత విద్యావంతు లైతే సమాజంలో మార్పు వస్తుందన్నారు . సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకోవాలన్నారు లక్షల సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు . కళాశాలలో సమాజ హితం కోసం అవసరమైన నూతన ఆవిష్కరణలు జరిగేలా విద్యార్థులు అధ్యాపకులు కృషి చేయాలన్నారు కళాశాలలో ఇండోర్ స్టేడియం ఆడిటోరియం సైన్ సెంటర్ ఏర్పాట్లకు కృషి చేసినట్లు తెలిపారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థులు పంచుకోవాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న భావనతో విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు ఈ సందర్భంగా అయా సమావేశాలలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ అయా కళాశాలలోనెలకొన్న సమస్యలను ప్రాధాన్య పరంగా మంత్రి సహకారంతో పరిష్కరించనున్నట్లు తెలిపారు



. విద్యార్థులు ఉన్నత విద్యావంతులై సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఇంతకుముందు మంత్రి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ , వైస్ ఛాన్సలర్ లతో కలిసి జేఎన్టీయూ కళాశాల లో ఉమన్ అనాటమీ , ఫిజియాలజీ , ఫార్మాలజీ ల్యాబ్ , అడ్వాన్స్ కంప్యూటర్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ – ఇంటలీజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ల్యాబ్ లను ప్రారంభించారు. అనంతరం అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ప్రతిపాదిత నర్సింగ్ కళాశాల 150 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నరసింహ పరిశీలించారు. ఈ పర్యటనలో సంగుపేటలోని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు. కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యకమాలలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి పి. మంజుశ్రీ జైపాల్ రెడ్డి , జె యెన్ టీ యు వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి , అందోల్ ఆర్ డి ఓ పాండు , సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిర 25వ వార్షికోత్సవాలు

## –పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 25వ వార్షికోత్సవ వారోత్సవాల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 25 వార్షికోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం మందిరావరణలో 1008 బిల్వపత్రాలతో బిల్వార్చన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు తదనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం మద్దికుంట గ్రామానికి చెందిన మాజీ గ్రామ ఉప సర్పంచ్ నాయి కోటి సుభాన్ వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సుభాన్ కుటుంబ సభ్యులకు సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. తదానాతరం వారితో కలిసి అక్కడే భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ వాసులు జగన్నాథ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పాండు, సుధాకర్, శివ కుమార్, రాజేష్, కృష్ణ, రవి కుమార్ మరియు పీఎంర్ యువసేన నాయకులు రాగం అనిల్, రామన్న, సాయికిరణ్, ఆనంద్, సోమశంకర్ పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ పనులను

## ప్రారంభించిన మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ గ్రామ నాయకులు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నూతన నిజాంపేట్ మండల్ బాచేపల్లి జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు ఎన్ఆర్ఈజీఏఎస్ నిధుల కింద 23 లక్షల రూపాయలు మంజూర కావడం జరిగింది సోమవారం కాంపౌండ్ వాల్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి చొరవతో బాచేపల్లి గ్రామం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అడుగులు వేస్తుంది అన్నారు ఈ





కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి రమేష్ సంగేపు దుర్గారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్ పుట్టి సంగయ్య చరణ్ గౌడ్ సుదర్శన్ చాకలి సాయిచరన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్ మంగలి కృష్ణ ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు రామప్ప ఎస్సీ సెల్ అధ్యక్షులు సీమాన్ శివకుమార్ తుకారం గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిల్స్



మొదటిపేజీ తరువాయి...

దివ్యాంగులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారిలో ఆత్మ సైర్యాన్ని పెంపొందించడంతోపాటు కనీస అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు నూతన దుస్తులను ను పంపిణీ చేస్తూ వారికి అంకితభావంతో పనిచేయాలని సూచించడం జరిగింది, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని ఈ సందర్భంగా ఉద్యోగులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం

బెజ్జంకి,సూర్యన్యూస్: బెజ్జంకి అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లిలో శివ పంచాయతన ధ్వజస్తంభ నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు 19 తేదీ నుండి 21వరకు మూడు రోజులపాటు జరగనుండగా మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవతల విగ్రహాల గ్రామ ప్రదక్షణ కార్యక్రమం డబ్బు సప్పుల్లతో,మహిళలు మంగళ హారతులతో విగ్రహాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ,పుణ్యవచన యాగశాల ప్రవేశం,అగ్ని ప్రతిష్ట, దేవత విగ్రహాల జలాధివాసనం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాపయ్యపల్లి ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ వారు తెలిపారు.



# రుద్రమదేవి మెగా కప్‌లో దుబ్బాక పట్టణ బాలికలు సత్తా చాటారని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : రుద్రమదేవి మెగా కప్పు కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ బాలికలు సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. రుద్రమదేవి షోతోకన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నాల్గవ రాష్ట్రస్థాయి కరాటే కుంపు ఆల్ స్టైల్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీలకు సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. ఈ కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన 13 మంది విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్,4 సిల్వర్ మెడల్స్, 6 బ్రౌంజ్ మెడల్స్ సాధించారు అని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు.గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్, బ్రౌంజ్ మెడల్స్ సాధించిన బాలికలను మాస్టర్ బురాని శ్రీకాంత్ ని రుద్రమదేవి మెగా కప్ తో రుద్రమదేవి షోతోకన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వారు అభినందించారు. దుబ్బాక మున్సిపల్ బాలికల పాఠశాల విద్యార్థినీలు శ్రీజ గోల్డ్ మెడల్. విజయ, ప్రజ్ఞ సిల్వర్ మెడల్స్. సంజన, అఖిల,లక్షిత బ్రౌంజ్ మెడల్స్.చెల్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రణవి,రమ్యశ్రీ గోల్డ్ మెడల్స్, శ్రావణి,సుహని సిల్వర్ మెడల్స్, స్పందన,అమూల్య, రుతిక బ్రౌంజ్ మెడల్స్ సాధించారు.

అని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపాడు పథకాలు సాధించిన విద్యార్థులను డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జి ఈ సి ఓ ముక్తేశ్వరి మాస్టర్ బురాని శ్రీకాంత్, సురేందర్, దుబ్బాక మున్సిపల్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి పిడి సౌందర్య అలానే చెల్లాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు పిఈటి నాగేందర్ గౌడ్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

# తెలంగాణకు గుండెకాయగా కాళేశ్వరం


- పేదింటి ఆడపిల్లకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం..
- కేసీఆర్ హయాంలో ప్రజాకర్షణ పథకాలు..
- కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం...

**: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కరువు కటకాలకు నిలయమైన తెలంగాణ లో కరువును దూరం చేయడానికే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీ కాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన దుబ్బాక, అక్బర్ పేట- భూంపల్లి, తొగుట మండలాలకు సంబంధించిన 154 కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కరువు కాటకాలతో తెలంగాణ ప్రాంతంలో రైతులు అష్ట కష్టాల పాలయ్యారన్నారు. తెలంగాణ మంచి చెడులను తెలిసిన వ్యక్తి గా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాళేశ్వరం మూలంగానే మన మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులకు, కూడవెల్లి, హల్దీ వాగులోకి, నీళ్లు వొచ్చిన విషయం మరువరాదన్నారు. నేడు అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, పాత ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పని కట్టుకున్నారన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా దుష్ప్రచారం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ను దూరం చేయలేరన్నారు. ఎమ్మెల్యే కు నిధులు ఇవ్వని ప్రభుత్వం, ఓడిపోయిన వారికి నిధులు ఇస్తున్నారని, నిధులు ఇస్తే వ్యతిరేకిస్త లేమని, గతంలో నిలిచిపోయిన కాలువ పనులను, రైతుల సమస్యలను, విద్యుత్ సమస్యలను పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖలో పైసా పనులు అవుతలేవని, ధర్నా చేస్తేనే మల్లన్న సాగర్ నీటిని విడుదల చేసే పరిస్థితి నెలకొందన్నారు. రాయపోల్, దౌల్తాబాద్, తొగుట, దుబ్బాక, మిరుదొడ్డి, చేగుంట ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని, ఉప్పరపల్లి, రామయంపేట కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఎస్సీ సెల్ చైర్మన్ బక్కి వెంకటయ్య సీనియర్ నాయకులు రాజమౌళి వివిద మండలాల ఎంపిపిలు జెడ్పీటీసీలు మాజీ సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఎస్బి కానిస్టేబుల్ వేణు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ సోమవారం రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో పాజిటివ్ బ్లడ్ అవసరం ఉన్నదని పోలీసులు మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్బి కానిస్టేబుల్ వేణు వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఇప్పటివరకు 30 సార్లు రక్త దానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె యొక్క కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసరం సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మొగుళ్ళ కనకయ్య తండ్రి కొమురయ్య ఆదివారం రోజున రాత్రికి నాగయ్య వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడనే సమాచారం మేరకు పోలీసులు పట్టుకుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పరశురామ్ మాట్లాడుతూ ఇసుక రవాణా కు ఎలాంటి అనుమతులు లేని కారణంగా బాధితుని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా కట్టే గాని, ఇసుకను గానీ అక్రమంగా తరలిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.




# తెలంగాణకు... గుండెకాయగా కాళేశ్వరం

- పేదింటి ఆడపిల్లకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం.
- కేసీఆర్ హయాంలో ప్రజాకర్షణ పథకాలు.
- కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం.

**: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కరువు కటకాలకు నిలయమైన తెలంగాణ లో కరువును దూరం చేయడానికే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీ కాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన దుబ్బాక, అక్బర్ పేట- భూంపల్లి, తొగుట మండలాలకు సంబంధించిన 154 కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కరువు కాటకాలతో తెలంగాణ ప్రాంతంలో రైతులు అష్ట కష్టాల పాలయ్యారన్నారు. తెలంగాణ మంచి చెడులను తెలిసిన వ్యక్తి గా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాళేశ్వరం మూలంగానే మన మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులకు, కూడవెల్లి, హల్దీ వాగులోకి, నీళ్లు వొచ్చిన విషయం మరువరాదన్నారు. నేడు అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, పాత ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పని కట్టుకున్నారన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా దుష్ప్రచారం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ను దూరం చేయలేరన్నారు. ఎమ్మెల్యే కు నిధులు ఇవ్వని ప్రభుత్వం, ఓడిపోయిన వారికి నిధులు ఇస్తున్నారని, నిధులు ఇస్తే వ్యతిరేకిస్త లేమని, గతంలో నిలిచిపోయిన కాలువ పనులను, రైతుల సమస్యలను, విద్యుత్ సమస్యలను పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖలో పైసా పనులు అవుతలేవని, ధర్నా చేస్తేనే మల్లన్న సాగర్ నీటిని విడుదల చేసే పరిస్థితి నెలకొందన్నారు. రాయపోల్, దౌల్తాబాద్, తొగుట, దుబ్బాక, మిరుదొడ్డి, చేగుంట ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని, ఉప్పరపల్లి, రామయంపేట కాలువ ద్వారా నీటిని విడుదల చేసి అదుకోవాలన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఎస్సీ సెల్ చైర్మన్ బక్కి వెంకటయ్య సీనియర్ నాయకులు రాజమౌళి వివిద మండలాల ఎంపిపిలు జెడ్పీటీసీలు మాజీ సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి సందర్భంగా...

: పూలమాల వేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: మరాఠా యోధుడు, ధర్మ పరిరక్షకుడు, భారత మాత ముద్దుబిడ్డ. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా.దుబ్బాక మున్సిపాలిటీ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి జయంతి శుభాకాంక్షలు తెలిపిపారు.ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూం రెడ్డి ఎంపిపి కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి బాణాల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 26 నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 26 నుండి 1 మార్చ్ వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించబడుతాయని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను పాఠశాల మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యాసరచన విభాగంలో నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్గా మారితే, ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను అనే అంశం పై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. నినాదం విభాగంలో పొదుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి అనే అంశంపై, పోస్టర్ విభాగంలో డిజిటల్ మరియు సైబర్ పరిశుభ్రత అనే అంశంపై చేతితో గానీ, డిజిటల్గా గానీ వేయవచ్చని అన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 10 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు గల విద్యార్థులు అందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు విద్యార్థి పేరు, పాఠశాల లేదా కళాశాల పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేట్, వయస్సు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలకు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు లీడ్ బ్యాంక్ కార్యాలయం, జిల్లా కలెక్టరేట్, దుద్దెడ గ్రామం, చేరుకోవాలి. 27న అన్ని పాఠశాలలు మరియు కళాశాల పిల్లలతో వాకథాన్ ఉంటుంది మరియు జిల్లా కలెక్టర్ సూచన మేరకు సంబంధిత జిల్లా అధికారులు కూడా పాల్గొంటారు.

# ప్రజావాణికి 24 దరఖాస్తులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు....ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందాని అన్నారు.ఎంతో నమ్మకం తో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోని పరిష్కారానికి ప్రజావాణి కి వస్తారని అంతే నమ్మకంగా అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించినచో వారికి న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబందిత, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలిపి 24 దరఖాస్తులు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమం లో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్యా, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఎఫ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..!

## బిఎంఎస్ జిల్లా కార్యదర్శి పి.మోహన్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; కార్మికుల హక్కులను కాలరాస్తున్న అంకెన్ పల్లి లోని ఎం.ఆర్.ఎఫ్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్మిక శాఖ ఉప కమిషనర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.ఆర్.ఎఫ్,ఏ.పి.ఎల్ పరిశ్రమ అధికారులు కార్మికులను తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. చట్ట ప్రకారం గెలిచిన యూనియన్ కు కనీస గౌరవం ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపించారు.కార్మికుల శ్రమ దోపిడీకి ఆ పరిశ్రమ యాజమాన్యం పాల్పడుతుందని మండిపడ్డారు.ఎలాంటి కారణం లేకుండానే ఇష్టారాజ్యంగా కార్మికులను తొలగిస్తున్నారని ఆరోపించారు.కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. ఎం.ఆర్.ఎఫ్ పరిశ్రమ యాజమాన్యంపై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారితో బి.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షులు టి.నరసింహారెడ్డి, ఎం.ఆర్.ఎఫ్,బి.ఎం.ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ రఫీ, మధుకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి,అంబదాస్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి



మేజర్ న్యూస్, సంగుసూర్:-శివాజీ జయంతిని పురస్కరించుకొని సంగుసూరు మండల కేంద్రంలో శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ పరిపాలన విధానాన్ని హిందూ సామ్రాజ్య స్థాపనకు చేసిన కృషిని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి,చౌడుచెర్ల వెంకట్ రాంరెడ్డి,చెలికాని యాదగిరి,గొనెపల్లి శివ,జీడిపల్లి రజనీకర్ రెడ్డి,తుపాకుల శ్రీనివాస్,నరేష్, వేణు,లవ్ కుమార్, రాజిరెడ్డి,కృష్ణాప్రసాద్, తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించిన యువకులు

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీలోని యువకులు హైందవ జాతి రక్షణే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడు. ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మవీరుడు. హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడు.హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి విజయవంతంగా నిర్వహించారు.



# బీసీ కాలనీలో బోర్లు వేయించాలని కలెక్టర్‌కి వినతి



జిన్నారం మేజర్ న్యూస్:కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య వేసవి దృష్ట్యా బొల్లారంలోని బీసీ కాలనీలో బోర్లు వేయించాలని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో వేసవి దృష్ట్యా జియాలజిస్టు తో సర్వే చేయించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి బోర్లు వేయించాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కమీషనర్, బోర్లు విషయం బీసీ కాలనీ గురించి పట్టించుకోవడం లేదని దీంతో ప్రజలు నీళ్ల విషయం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించామని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేనిను...

# కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అజ్మతుల్లా హుసేని ను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షు కలీం మొద్దీన్ అహ్మద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ వహాబ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మత్ మరియు ఇమ్రాన్ సోమవారం రోజున కలిసి హైదరాబాదులోని అతని నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈనెల 21న నాంపల్లి హజ్ హౌస్ గ్రౌండ్లో పదవీ బాధ్యతలు చేపడతారని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ఏఐసీసీ, టీ పి సి సి నాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కలీముద్దీన్ అహ్మద్ టీ పి సి సి మైనార్టీ వైస్ చైర్మన్ కోరారు.



# మా పొలాలకు సాగునీరు ఇవ్వరా

-అక్రమంగా తూమును ఓపెన్ చేసి నీళ్లను వేరే వైపు మళ్ళిస్తారా
-ఇరిగేషన్ అధికారులపై పుల్లూరు గ్రామ రైతుల ఆగ్రహం
-భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు కూరెల్లి జస్వంత్ రెడ్డి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని బండ చర్లపల్లి గ్రామంలోని బండ చెరువు లోకి వచ్చిన సాగునీరును ఇరిగేషన్ అధికారులు చెరువు పూర్తిగా నిండకుండానే తూమును ఓపెన్ చేసి, వేరే గ్రామాలకు తరలిస్తున్నారని,తద్వారా తమ గ్రామానికి రావాల్సిన నీరు రాకుండా పోతుందని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు కూరెల్లి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో





పుల్లూరు గ్రామ రైతులు సోమవారం ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ చర్లపల్లి గ్రామంలోని బండ చెరువు పూర్తిగా నిండడం ద్వారా, అలుగు పారిన నీరుతో తమ గ్రామంలోని వెంకటాయ చెరువు నిండుతుందని, తద్వారా తమ పొలాలకు నీళ్లు వస్తాయని అన్నారు. కానీ ఇరిగేషన్ అధికారులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా చెరువు నిండకముందే తూమును ఓపెన్ చేసి, కాలువ ద్వారా నీటిని వేరే గ్రామానికి తరలిస్తున్నారని, చెరువు పూర్తిగా నిండితే గ్రామంలోని కొంత మంది లీడర్ల భూములు మునిగిపోయే ప్రమాదం ఉందని, అందువల్లే నీళ్లను వేరే వైపు మల్లిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ సాయిబాబా స్పందిస్తూ తూము వెంటనే మూసేస్తామని పుల్లూరు రైతులకు హామీ ఇచ్చారు. కాగా కొద్ది రోజుల క్రితం మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పుల్లూరు బండ జాతర కు వచ్చిన సందర్భంగా బండ చెరువు నింపి అక్కడి నుండి పుల్లూరు వెంకటాయ చెరువును కూడా నింపుతామని హామీ ఇచ్చిన, అధికారులు ఆయన మాటను లెక్క చేయకుండా, నీటిని వేరే వైపు మళ్లించడం గమనార్హం.ఈ కార్యక్రమంలో పుల్లూరు మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,రైతులు ఒగ్గు లచ్చయ్య, ఒగ్గు మల్లయ్య, రామాచారి,నర్సయ్య, రమేష్,సురేష్,పుల్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు గరిపల్లి రాములు,గరిపల్లి వెంకటి,అంజిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 18 సం: వయస్సు నిండిన యువతి, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; భారత దేశం ప్రజాస్వామ్య దేశం , ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానం లో ఓటు హక్కు విలువైనదని,ఓటు తో దేశాన్ని , భవిష్యత్తు ను మార్చుకోవాలని,ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు.నూతనంగా 18 సం:వయస్సు నిండిన యువతి యువకులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలనీ,భవిష్యత్తు ను మార్చుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోరమ్ 6 ద్వారా నమోదు చేసుకున్న వారి ఓటును బి ఎల్ ఓ లు , బి ఎల్ ఓ సూపర్ వైజర్ లు ద్వారా ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయించాలని తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01.ఏప్రిల్ ,2024 నాటికీ ,18 సం: రాలు నిండిన యువతి యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా ,అవగాహన కలిగిస్తూ అధికారులు ప్రోత్సహించాలని కోరారు .ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల వారీగా ఫామ్ 6, ను త్వరిత గతిన ఆన్లైన్ పక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ , బి ఎల్ ఓ ల సూపర్వైజర్ ద్వారా సమాచారం తెలుసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరునమోదు పై విస్తృత అవగాహన కల్గిఉండలన్నరు.

# ప్రజావాణి కార్యక్రమానికి 91 ఆర్జీలు

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 91 మంది నుండి అర్జీ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో శ్రీనివాస్ టేక్మల్ ,లక్ష్మి రామాయంపేట,సిద్ది రాములు హవేలీ ఘనపూర్,అనసూయ యశ్వంత్ రావు పెట్,కిషన్ మెదక్,నుంచి ధరణి ,భు సమస్యల పరిష్కారం కోసం 30 మంది ,మనెమ్మ తూప్రాన్ ,గంగారాం పాపన్న పెట్,శ్రీనివాస్ నర్సాపూర్,నాగయ్య మాసాయి పెట్, నుంచి పెన్షన్ కోసం 16 మంది, పంచాయితి శాఖ కు 2 ,ఇతర విద్య,వైద్య , ఉపాది, సమస్యల గురించి 43 మంది నుంచి ఆర్జిలు స్వీకరించమని, మొత్తం కలిసి 91 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ స్వీకరించిన పిర్యాదులు త్వరగా పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ పథకాలకు కావలసిన అర్హతలను బట్టి వారికి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డిఆర్ఓ పద్మశ్రీ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా మంతూరి లక్ష్మి

తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి



మిరుదొడ్డి / సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ :పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందనీ, నిరంతరం పార్టీకి పనిచేసే వారిని గుర్తించి మిరుదొడ్డి మండల మహిళా అధ్యక్షురాలిగా మల్లుపల్లి గ్రామానికి చెందిన మంతూరి లక్ష్మి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండల మహిళా అధ్యక్షురాలిగా నియామక పత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు.ముద్దం లక్ష్మి అందించారనీ అన్నారు. నా పై నమ్మకం ఉంచి నాకు మండల మహిళా అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు మరియు మంత్రులు కొండా సురేఖ. ధనసరి సీతక్కతో పాటు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ కార్యకర్తగా ఉండి ఎల్లవేళలా పార్టీకి కష్టపడినందుకు గుర్తింపు లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకపోవడానికి పార్టీ కార్యకర్తలను కలుపు కొని ముందుకు వెళ్తానన్నారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాద్యక్షురాలు రేణుక.మిరుదొడ్డి మండల మహిళా ఉపద్యక్షురాలిగా రాధ.దుబ్బాక కొఆర్డ్ నేటర్ సుమలత. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం.ఉపద్యక్షులు ఎండి అర్షద్.మండల యూత్ ప్రెసిడెంట్ ఎండి జహంగీర్. మండల సెక్రటరీ పూడూరి మహేశ్.బిడ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ విగ్రహ ప్రతిష్టాపణకు భూమి పూజ



చిన్నకోడూర్, మేజర్ న్యూస్ : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా దేశానికి అనేక సేవలు అందించారని పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నకోడూర్ అంబేద్కర్ సర్కిల్ సమీపంలో స్వర్గీయురాలు ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టాపనకు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ముదిరాజ్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీమతి ఇందిరా గాంధీ ఇల్లు లేని పేదల కోసం పక్కా ఇళ్ళు నిర్మాణం, ఉపాధి కల్పన, భూమి పంపిణీ మరియు దళిత, గిరిజన, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు.దేశ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కారణమైన కొఠారీ కమిషన్ సిఫార్సులను అమల్లోకి తీసుకొచ్చి ఐరన్ లేడిగా ఎదిగి పోయారన్నారు.ఇందిరమ్మ సేవలు..చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవారి గుండెల్లో నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసరి మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మేకల ఎల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మ్యాకల పోచమల్లు,వెంకటేష్, కనకయ్య, రాజయ్య,లక్ష్మణ్, ఎండి బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు సేవించి మహిళా ఆత్మహత్య

పాపన్నపేట మేజర్ న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో పురుగు మందు సేవించి ఓ మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అమ్రియా తండాలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది.ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం వివరాలు...అమ్రియా తండాకు చెందిన లునావత్ విజ్యా (30) భర్త దీప్లా మూడేళ్ల క్రితం విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు.అప్పటి నుండి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది.గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి.దీంతో తరచూ ఇదే విషయంలో బాధపడుతుండేది.ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇంట్లో పురుగు మందు సేవించింది.దీంతో వెంటనే కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం సమయంలో మృతి చెందింది.మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు.కుమారుడు ప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# రామయపల్లిలో చత్రపతి శివాజీ విగ్ర ఆవిష్కరణ

## జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి



తూప్రాన్: మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండలం రామాయపల్లి డబుల్ బెడ్ రూమ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని హిందూ ధర్మం కోసం ధర్మాన్ని కాపాడిన మహనీయుడు చత్రపతి శివాజీ అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని మెదక్ జడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు మనోహరాబాద్ మండలం రామాయపల్లి లు ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు ధర్మంగా పరిపాలించిన చక్రవర్తి శివాజీ ఒక్కడే అని అన్నారు మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని కోరారు టీఆర్ఎస్ నాయకులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మన ధర్మాన్ని మనమే కాపాడుకోవాలని ధర్మాన్ని కాపాడుకోవడానికి యువత నడుం బిగించాలని అన్నారు చత్రపతి శివాజీ జన్మదినం సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ గారు మరియు మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి గారితో కలిసి మనోహరాబాద్ మండలంలోని రామాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేందర్ రెడ్డి ఎంపీటీసీ లత వెంకట్ గౌడ్ గ్రామ సర్పంచ్ పార్వతి మల్లేశం , పెంట గౌడ్ , పాండు గౌడ్ గల్లీ యూత్ సభ్యులు , చత్రపతి శివాజీ యూత్ సభ్యులు పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని పిఎస్ యంఎల్ కాలనీ లో శివాజీ యూత్ వారు ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ మహారాజ్ కు పూజాకార్యక్రమం నిర్వహించి,జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా సదాశివపేట పట్టణ మరియు మండల మరియు సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి శివాజి జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని తెలియజేశారు. నేటి యువత శివాజి మహారాజ్ సూచించిన బాటలో నడవాలని, తన పరిపాలనలో మహిళలకు పెద్ద పీఠ వేషారని, రైతులకు మంచి సుసంపన్నమైన పరిపాలన అందించారని పజలందరు కూడా వారి సూచనలను ఆచరణలో పెట్టాలని ప్రజలను కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివాజి యూత్ అధ్యక్షులు ఆపిల్, కార్యదర్శి సాయి కుమార్, శివ, కార్యకర్తలు ప్రీతం, ఓంకార్, సుధీర్, విజయ్ కుమార్, వీరేశం, దత్తు, శీతల్ కుమార్ మరియు పీఎంర్ యువసేన నాయకులు అనిల్, గుణాకర్, చిన్న, వెంకట్, తాలెల్మ రమేష్, నల్ల సాయి కిరణ్, సోమశంకర్ మొదలగువారు పాల్గొన్నారు.

# సర్వే చేసి మెదక్ ఎంపీ పార్లమెంటు సీటును ఎంపిక చేయాలి



తూప్రాన్: మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి మీ ఎంపిక చేసే విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని ప్రజల్లో పలుకుబడి ఉన్న అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ జి.ఎలక్షన్ రెడ్డి తెలిపారు. తొమ్మిదేళ్లు డిసిసిబి చైర్మన్ గా పనిచేశానని, బిసి జెడ్పి చైర్మన్ ను చేయడానికి తాను అన్ని విధాల సహకరించానని, మెదక్ ఉమ్మడి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలతో తనకు మంచి సత్సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. 1969 లో తెలంగాణ ఉద్యమంలో పంతొమ్మిది రోజులపాటు జైలు జీవితాన్ని గడిపినట్లు, రాజకీయాలలో క్రియాశీలక కార్యకర్తగా ఉంటున్నానని ఆయన పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థి ఎంపిక విషయంలో అందరి అభిప్రాయాలను తీసుకొని,సర్వే ఆధారంగా ఎంపిక చేస్తే బాగుంటుందని, నాలుగేళ్ల పాటు కార్పొరేషన్ చైర్మన్ పదవిని అనుభవించిన వ్యక్తికి ఎంపీ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని ఆయన తెలిపారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఎంపీ టికెట్ ను మదన్ రెడ్డికి లేదంటే తనకైనా ఇవ్వాలని ఆయన చెప్పారు. కింది స్థాయిలో కార్యకర్తలతో మమేకమై అభివృద్ధి కోసం ప్రజల కోసం పూర్తి సమయాన్ని వెచ్చిస్తున్న తాను ఎంపీ టికెట్ ను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో తనకంటూ గ్రూపు లేదని, ఇటీవలనే జరిగిన యాగం సందర్భంగా కెసిఆర్ ఎంపీ టికెట్ విషయం పై తనతో మాట్లాడారని, మూడేళ్ల క్రితం మాజీ మంత్రి హరీష్ రావు 1969 ఉద్యమంలో పనిచేసిన సందర్భంగా తనను సన్మానించారని గుర్తు చేశారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే తనకు ఎంపీ టికెట్ ను ఇవ్వాలని కోరారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన మైసంపల్లి గ్రామ ప్రత్యేక అధికారి ఏవో బోగేశ్వేర్



కోహెడ మేజర్ న్యూస్: మండలం లోని మైసంపల్లి గ్రామం లో ఏవో బోగేశ్వేర్ సీసీ రోడ్డు నిర్మాణం పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మైసంపల్లి గ్రామానికి 10 లక్షల రూపాయల సీసీ రోడ్ల నిర్మణానికి మంజురైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య,మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు బందేల బాలకిషన్,యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్,గ్రామ శాఖా అధ్యక్షులు ఇట్టవెని తిరుపతి, పోలోజు సుదర్శన్,సంగం కిషన్,లింగారావు,రాకేష్, మహేష్ యాదవ్,శ్రీనివాస్, మధుసూదన్,సంపత్ గ్రామ సెక్రెటరీ రవి, శ్రీనివాస్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రంలో ఛత్రపతి శివాజీ చౌక్ లో సోమవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూల వేసి నివాళులు తెలిపిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ళ సంజీవ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు హిందు సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి పండు రెడ్డి బజరంగ్ దళ్ నాయకులు జగదీష్ సంతోష్ బజరంగ్దళ్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలానికి చెందిన 283 కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం కన్వెన్షన్ హాల్లో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది గత ప్రభుత్వం ప్రజలకు నిర్లక్ష్యం ధోరణి తో ఆపిన చెక్ లు ప్రజా సంక్షేమం దృష్ట్యా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసరం కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ లక్ష్యం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లు తాసిల్దార్ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఛత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శప్రాయుడు : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఛత్రపతి శివాజీ నేటి యువతకి ఆదర్శప్రాయుడని శేరిలింగంపల్లి నియోజక వర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీ లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో ప్రయనించాలని తెలిపారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఛత్రపతి శివాజీగా ఖ్యాతి పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు అని అన్నారు. ఆయన వీరత్వానికి ప్రతిమ అని అన్నారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. శివాజీ తల్లి జిజియాబాయి మార్గదర్శకంలో ఎన్నో యుద్దలు చేసి విజయం సాధించారు అని అన్నారు. యుద్ధ తంత్రాల్లోనూ శివాజీ అనుసరించే విధానం శత్రువులకు అంతుబట్టని విధంగా సాగేదని అన్నారు. సైనిక సంపత్తి ప్రాముఖ్యతను, తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనం అని అన్నారు. పటిష్ఠమైన సైన్యంతోపాటు నిఘా వ్యవస్థను కూడా కలిగి ఉండటమే కాకుండా, అధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగింవారని అన్నారు. వీటిలో ముఖ్యమైంది గొరిల్లా దాడి అని గుర్తు చేశారు. బి1674 సంవత్సరం, హిందూ నెల జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరువుకుంటారు అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లం నాయుడు, సుభాష్, బాలు, రాజు, మహేష్, మహేందర్, విజయ్, చిట్టూ, విఠల్, శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యువకుడు ఒక్కొక్క ఛత్రపతి శివాజీ కావాలి: మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రతి యువకుడు ఒక్కొక్క ఛత్రపతి శివాజీ కావాలని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కేపిహెచ్బి రోడ్ నెంబర్-1, ఆర్.ఎస్.ఎస్ గోపి , పవన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు కాంతారావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఎవరి పేరు చెబితే శత్రువులు భయపడిపోతారో.. ఎవరి పేరు చెబితే హిందూ మతంలో ఉత్సాహం ఉరకలెత్తుతుందో.. ఎవరి పేరు చెబితే గెరిల్లా యుద్ధం గుర్తుకొస్తుంద ఆయనే మరాఠా మహాయోధుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. స్వతంత్ర సామ్రాజ్య, మరాఠా సామ్రాజ్యానికి నాంది పలికిన వీరుడు, తరాలు గడిచినా నేటికీ ఆయన మనకు ఆదర్శం అని అన్నారు. ధైర్యానికి, సాహసాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం, ఛత్రపతి శివాజీ మహారాజ్ యావత్ దేశానికి కీర్తి ప్రదాత అని అన్నారు. చాలా మంది వీర యోధులు అతని నుండి ప్రేరణ పొందుతారు. భారత్-పాకిస్థాన్ మధ్య నియంత్రణ రేఖపై ఛత్రపతి శివాజీ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. తద్వారా శత్రువుపై పోరాడే మన భారత సైనికులు ప్రతిరోజూ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని చూడటం ద్వారా అతని ఆదర్శాలు, నైతిక విలువల నుండి ప్రేరణ పొందుతారని అని అన్నారు. శివాజీ మహారాజ్ శత్రువుపై చూపిన ధైర్యాన్ని గుర్తు చేసుకుంటారన్నదే విగ్రహ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం ఎన్జీవో తెలిపింది అని అన్నారు. నాడు ఛత్రపతి శివాజీ చూపిన ధైర్యసాహసాలను పునికితెచ్చుకుని హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా కాంతారావు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినోద్ కుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, కల్యాణ్, రవి కుమార్, శ్రీమతి దేశబత్తుల సుధరవి హిందూ సంఘాల నాయకులు, బిజేపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో లక్ష క్లాత్ బ్యాగులను పంచుతాం

### ప్రపంచ పర్యావరణ సంస్థ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి వెల్లడి.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవ్ మేడారం, క్లీన్ మేడారం, సే నో టు ప్లాస్టిక్ అనే నినాదాలతో కూడిన గోడపత్రికలను ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర, ప్రధాన కార్యదర్శి కోనేటి నిఖిల్ సాయి, సభ్యులు స్వర్గం మహేష్ లు ఎన్ఎస్ఎస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ .... ప్రపంచ పర్యావరణ సంస్థ గత 12 సంవత్సరాలుగా చేస్తున్న కృూఎషిని వివరించారు. 2 కోట్ల మంది భక్తులు ప్రత్యేక మేడారం మహా జాతరలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ మహా జాతర లో భక్తులందరూ మేడారం, పరిసర ప్రాంతాల్లో ఉన్న జీవవైవిధ్యాన్నీ కలుషితం చేయనున్నారని అన్నారు. ఈ జాతరలో విచ్చలవిడిగా కాలుష్యాన్ని విడుదల చేయకుండా, ప్లాస్టిక్ ని విచ్చలవిడిగా వాడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని వారు భక్తులకు విజ్ఞప్తి చేశారు . అనంతరం భద్ర గ మాట్లాడుతూ.... గతంలో ఎప్పుడూ లేనివిధంగా మేడారం జాతరలో పసువు ,కుంకుమలు, అమ్మవార్లకు సమర్పించే బెల్లం వరకు విష రసాయనాలు వాడుతూ జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. జంపన్న వాగులో పూర్తిగా డిటర్జెంట్లు, షాంపులను వాడుతూ నీటిని కలుషితం చేయనున్నారని చెప్పారు. మేడారం భక్తులు వనదేవతల్ని కాపాడుకోవడానికి ప్రపంచ పర్యావరణ సంస్థతో కలిసి రావాలని పులుపునిచ్చారు. మహా జాతరలో కనీసం లక్ష క్లాత్ బ్యాగులు పంచాలని తమ సంస్థ లక్ష్యంగా పెట్టుకుందినీ తెలిపారు. జాతరలో ఫ్లెక్సీలను పూర్తిగా నివారించి, కాలుష్య రహిత జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ను నియమించాల నీ కోరారు.

## చత్రపతి శివాజీ అందరికీ మార్గదర్శి..

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజంలో జరుగుతున్న అన్యాయాలని ఎదిరించి నేటి యువత చత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలి అని టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మూసాపేట్ జనత నగర్ లోని శివాజి చౌక్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా భజరంగ్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. హిందూ సమాజం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి శివాజీ మహారాజ్ అన్నారు. మొగల్ సామ్రాజ్య పతనం చేపట్టి మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరింప చేసిన వీరుడు అని కొనియాడారు. యువతరం గుండెల్లో ఎప్పటికి పౌరుషాన్ని రగిలించిన దిక్సూచి ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ స్థానిక నిర్వాహకులు రాము, సాయి గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో సాహితీ వైభవం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ వాగ్దేవి సంస్కృూఎత భారతి సంస్థ ఆధ్వర్యంలో బాసర క్షేత్రము లోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో గల సరస్వతి స్థూప, కోటి పార్థివ లింగ స్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు ద్వితీయ వార్షికోత్సవం

పురస్కరించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు,మొదలైన వాటితో పాటు ,వివిధ సాంస్కృూఎతిక కార్యక్రమాలు అత్యంత వైభవముగా నిర్వహించిన్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు శివ శ్రీ నిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు తెలిపారు. ముందుగా కలశస్థాపన, లక్ష్మీ గణపతికి అభిషేకం, కోటి పార్థివ లింగ పూజా, ద్వాదశ జ్యోతిర్లింగములకు అభిషేకం, వివిధ ఫల రసాలతో అభిషేకం, లక్ష, బిల్వార్చన, గణపతి, నవగ్రహ, లలిత హోమం, దీపోత్సవం, సాముహిక లలిత సహస్ర నామ పారాయణం బ్రాహ్మణ దంపతీ పూజ మొదలైన పూజలతో పాటు,అన్నదాన కార్యక్రమము నిర్వ హించినారు. సాంస్కృూఎతిక కార్యక్రమాలలో అంతర్భాగంగా హైదరబాద్ వాస్తవ్యులు సమ్మోహన మ్యూజిక్ అకాడమీ అధినేత డా. కిరణ్మయి శిష్య బృా ఎందం చే కూచుపూడి మరియు భరత నాట్యంనృూఎత్యం, మరియు డా. పాట్వర్ధన్ చె అష్టావధానం, నిర్వహించ బడినది. మంచిర్యాల వాస్తవ్యులు మద్ది రాజన్న, ఎడ్ల కిషన్,పాత విఘ్నేష్, రావుల సత్యనారాయణ, రే నుకుంట్ల శ్రవణ్,కొండ వైకుంఠం, వో జ్జల కాశన్న, చందూరి భూమయ్య,కొత్త రాజయ్య, వనమాల బాలాజీ ప్రసాద్, పిస్క గోవింద్,నీల సుధాకర్, అక్కనపల్లి సత్యనారాయణ,నీల చంద్రశేఖర్, పొద్దుటూరి పద్మావతి, రేనుకుంట మహేందర్ తదితరులు మహా అన్నదానానికి సహకరించినారు అని వ్యవస్థాపకులు అంబికానాధా శర్మ తెలిపారు.

### సంఘ సంస్కర్త విశ్వబ్రాహ్మణ జాతిరత్నం సుదీర్ఘ 40 సంవత్సరాల నుండి విశ్వబ్రాహ్మణ జాతి సేవలు అందిస్తున్న పులిగిల్ల శ్రీనివాస్ చారికి



ముషీరాబాద్ మేజర్ న్యూస్:అభినందన సభ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేయడమైనది ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ ఎల్బీనగర్లో బ్రహ్మంగారి గుడి నిర్మించిన మహాదాతవు మరియు మరియు కాటేదాన్ లో విశ్వకర్మ టెంపుల్ నిర్మించిన మహనీయుడు రాజనూరు సర్పంచిగా ఏకగ్రీవంగా ఉత్తమ సర్పంచి ఉత్తమ గ్రామపంచాయతీ మహనీయుని విశ్వబ్రాహ్మణులు ఎంతోమందికి ఆర్థికంగా సాయలు అందించిన గొప్ప వ్యక్తులు మీరు మీ సన్మాన సభకు విచ్చేసిన బంధుమిత్రులకు మీలాగా అందరూ ఆదర్శవంతులుగా ఉండాలని రాష్ట్ర ప్రజానీకానికి పిలుపునివ్వడం అయినది ఈ కార్యక్రమంలో ఆత్మగౌరవ కమిటీ చైర్మన్ లాల్ కోట వెంకటాచారి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్ మోహా నో మనుమయసంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోదు కృా ఎష్ణమాచారి ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నాగవరం భాస్కరాచారి ఈ సమావేశానికి పెద్దకొల్లు మీ బ్రహ్మాచారి అధ్యక్ష వహించగా దయానంద చారి నాగోల్ రామాచారి భరతం శ్రీనివాస్ చారి సత్యం విశ్వకర్మ అధీరథ మహోదరు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ - శనివారం 24.నఉదయం 6.30 గంటలకు శ్రీ శివ ఆంజనేయ దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి పంచామృూఎత అభిషేక పూజా కార్యక్రమాలు మరియు ఉదయం 10.00 గంటల నుండి మహిళల చే శ్రీ అనఘాదేవి సమేత శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి వ్రత పూజ మరియు లలిత సహస్రనామ కుంకుమా అర్చన నిర్వహిం చడానికి నిర్ణయించడం జరిగింది. కార్యక్రమ స్థలంశ్రీ శివ ఆంజనేయ దేవాలయ ప్రాంగణంలోహనుమాన్ నగర్ ఆఫ్ విజయా డైరీ,తార్నాక, లో ఈ వేడుకలు జరుగుతాయి ఈమేరకు నిర్వాహకులునిర్మల /నరసింహారావు తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వామి 26వ వార్షికోత్సవంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి 26వ వార్షికోత్సవంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. తదనాతరం ఆలయ కమిటీ వారు పులిమామిడి రాజుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజు గారు మాట్లాడుతూ ఈ ఆలయం దిన దిన అభివృద్ధి చెందుతుందని, ప్రతి యేటా అయ్యప్ప మాలాధారణకు ఇక్కడికి వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారాని, ఈ దేవాలయం ముంబాయి హైవే రోడ్డు ప్రక్కన ఉండడం వలన భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. ఇంత మంచి వాతావరణాన్ని భక్తులకు అందిస్తున్నందుకు ఆలయ కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు గోనె శంకర్ స్వామి, సుధాకర్ స్వామి, నాయుడు స్వామి, బీజేపీ నాయకులు కోవూరి సంగమేశ్వర్, ఓదెల మాణిక్ రావు, గొర్లిల్లా శివ లింగం, వి.శ్రీశైలం, నల్ల సాయి కిరణ్, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు పవన్ గౌడ్, ఉల్లిగడ్డల నాగన్న, విశ్వనాధం పటేల్, కృష్ణ రెడ్డి, రాచన్న స్వామి, మరియు భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్'లో వసంత పంచమి సందర్భంగా ఏర్పాటు చేసిన సరస్వతి మాత మండపంలో స్థానిక కాంగ్రెస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... సరస్వతి మాత కృపాకటాక్షాలతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి యేటా ఉత్సవాలను చేపడుతున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సతీష్ , సురేష్ , రత్న కుమార్, యాదవ్, అభిషేక్, దిలీప్, కృష్ణ , సునీల్ , రాహుల్ , సాహెట్ , రాజన్ , సన్నీ , సందీప్, సిద్ధు, సోను, సూరజ్ , రవి, కాలనీ యువకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత

## : కలెక్టర్ వల్లూరి క్రాంతి





సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 47 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిలో రెవిన్యూ సంబంధిత దరఖాస్తులు 17 , ఇతర శాఖలకు సంబంధించి 30 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ పరమేష్,, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్లోని జూకల్ శివారులో కన్వెన్షన్ హాల్లో పెద్దశంకరంపేట మండలానికి చెందిన 139 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ట మధు,నాయకులు నారాగౌడ్, రాజశేఖర్రెడ్డి, గంగారెడ్డి, పెరుమాల్గాడ్, అకుల శ్రీనివాస్ తదితరుల ఉన్నారు.

# ఘనంగా నిర్వహించిన చత్రపతిశివాజీ జయంతి వేడుకలు





రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలో ఛత్రపతిశివాజీ మహరాజ్ 394వ జయంతిని పురస్కరించుకుని సోమవారం శివాజీ యూత్ అధ్వర్యంలో పురవిధులగుండా శోభాయాత్ర ను నిర్వహించి శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి జెండాను ఆవిష్కరించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు, పిల్లలు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండల్ ముక్తాపూర్ గ్రామానికి చెందిన పుడ్లిక్ యాదవ్ నార్సింగ్ నూతనంగా ఏర్పాటు చేసిన యల్లలింగేశ్వర ఇండియన్ అయిల్ పెట్రోల్ బంక్ ను సోమవారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పండరి యాదవ్ యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ నాయకులు జగ్గప్ప జ్ఞానేశ్వర్ శ్రీను కృష్ణ తదితరులు పాల్గొన్నారు